## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఖైరతాబాద్, మార్చి 15: మాదక ద్రవ్యాలకు పిల్లలు దూరంగా ఉండాలని తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ నర్సింగరావు సూచించారు. శనివారం సోమాజిగూడలోని రాజ్ భవన్ హైస్కూల్లో టీన్యాబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో మాదకద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్లయితే వెంటనే 1908కు సమాచారం అందించాలన్నారు. టీన్యాబ్ కోఆర్డినేటర్ కల్యాణి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రావు, విద్యాశాఖ సెక్టార్ అధికారి కనీస్ ఫాతిమా, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం గోపాల్, ఉపాధ్యాయులు వీర్కొండ, సురేందర్ ల్గొన్నారు.

## శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్ నగర్, మార్చి15: శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేంపావని డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రోజు రోజుకు శ్రామిక మహిళలపై పనిభారం పెరుగుతుందే తప్ప ఏ విధమైన కార్మిక చట్టాలు అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫీజు పెంపు యోచనను విరమించుకోవాలి

హిమాయత్‌నగర్, మార్చి15: రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు పెంపు యోచనను విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బీటెక్ ఫీజులు పెంచాలని టీజీఎస్ఆర్సీ ముందు పెట్టిన ప్రతిపాదనలను ఉన్నత విద్యామండలి తిరస్కరించాలన్నారు. యాజమాన్య సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని, అనేక ఇంజినీరింగ్ కాలేజీలు నిబంధనలు పాటించడం లేదన్నారు. ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు.

## రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి

శంషాబాద్ రూరల్, మార్చి 15 : రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి చేస్తుందని మల్కారం సహకార సంఘం చైర్మన్ బుర్కుంట సతీశ్ తెలిపారు. శనివారం మండలంలోని మల్కారం సహకార సంఘం పరిధిలోని 9 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి రూ.37,26,800ల చెక్కులు, 26 మంది రైతులకు పంట రుణాలకు సంబంధించి రూ.38,70,000ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమానికి సహకార సంఘం కృషి చేస్తుందని వివరించారు. డైరెక్టర్లు వాజిద్ ఖాన్, శంకరయ్య, రెడ్యానాయక్, సీఈవో సురేందర్, సిబ్బంది విక్రమ్, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడిపై కేసు

ఖైరతాబాద్, మార్చి 15 : తెలంగాణ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు, హెచ్‌సీఏ క్లబ్ సెక్రటరీ సీహెచ్ బాబురావుపై కేసు నమోదైంది. సైఫాబాద్ పోలీసుల వివరాల ప్రకారం... తెలంగాణ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు బాబురావు తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యదర్శిగా, శివశంకర్ కోశాధి కారిగా అనధికా రంగా చెలామణి అవుతూ వారి పేర్లను జాతీయ క్రీడలకు సంబంధించిన వెబ్సైట్లోనూ అక్రమంగా అప్లోడ్ చేశారు. తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భవిష్యత్ అంతా ఏఐదే..

## హైదరాబాద్ డీఈఓ రోహిణి

జూబ్లీహిల్స్, మార్చి 15: భవిష్యత్ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దేనని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి అన్నారు. శనివారం యూసుఫ్ గూడ ప్రభుత్వ పాఠశాలలో ఏఐ కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కంప్యూటర్ ఆధారిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశేషంగా ప్రాధాన్యతను సంతరించుకోనుందని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులకు ఏఐ శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. ఆయా తరగతుల బోధనల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భాగం కానున్నట్లు తెలిపారు. మరోవారం రోజుల్లో పరీక్షలు రాయనున్న పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రత వీడొద్దని.. ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సంసిద్ధం కావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం పరమేశ్వరమ్మ,



ఏఐ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఈఓ రోహిణి

ఖైరతాబాద్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ శ్రవణ్ కుమార్, పాఠశాల ఇన్‌చార్జి నరసింహ, ప్రైమరీ హెచ్‌ఎం శ్రీదేవి, ఎన్‌సీసీ ఇన్‌చార్జి ప్రభాకర్, ఇతర టీచర్లు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, మార్చి 15 : చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన కుమ్మరి ఆనందచారి(62) ఈ నెల 14న హోలీ సందర్భంగా మద్యం తాగి రాత్రి 9.20 గంటల సమయంలో బాత్‌రాంలోకి వెళ్లి యాసిడ్ తాగి బయటకు వచ్చాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని శంషాబాద్‌లోని ఓ ప్రైయివేటు దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఉస్మానియాకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

జూబ్లీహిల్స్, మార్చి 15: ఆస్తిపన్ను పాత బకాయిలపై ఓటీఎస్ పథకంలో భాగం గా అందిస్తున్న 90శాతం వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. శనివారం యూసుఫ్‌గూడలోని జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఆస్తిపన్ను పరిష్కార వేదిక నిర్వహించారు. ఏళ్ల తరబడి ఆస్తులపై ఉన్న వివాదాల పరిష్కారానికి మార్చి 31 వరకు ప్రతి శనివారం ఏర్పాటు చేసే పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. పాత బకాయిలు ఉన్నవారు ఈ నెలాఖరులోగా మొత్తం ఆస్తిపన్ను చెల్లించి 90 శాతం వడ్డీ మాఫీ పొందాలని సూచించారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో పక్షం రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంతో కాలంగా వడ్డీ భారంగా భావించి అసలు కట్టకుండా అలసత్వం వహిస్తున్న వారికి ఇది సువర్ణ అవకాశం అన్నారు. ప్రస్తుత ఏడాది (2024-25) కి సంబంధించిన ఆస్తిపన్ను చెల్లిస్తూ పాత బకాయిలు పెండింగ్‌లో ఉన్నవారు ఎరియర్స్‌పై కేవలం 10 శాతం వడ్డీ చెల్లించి ఈ నెలాఖరు వరకు ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కోకాపేటలో అగ్ని ప్రమాదం

మణికొండ, మార్చి 15 : కోకాపేట ఘర్ బిల్డింగ్‌లోని ఓ రెస్టారెంట్‌లో గ్యాస్‌లీకై ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకాపేట సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న ఘర్ మల్టీ లెవెల్ బిజినెస్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఓ రెస్టారెంట్ లో నిర్మాణంలో ఉన్న కిచెన్‌లో గ్యాస్ లీక్ కావడంతో యజమాని రాకేశ్‌తో పాటు అక్కడ పని చేస్తున్న రిజ్వాన్, అన్వర్ మాలిక్, శివ, ఫారుక్ మాలిక్, రాజు ఐదుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు నార్సింగి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రమణ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను తెలుసుకున్నారు. ఈ మేరకు నార్సింగ్‌పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అలాగే ప్రమాద ఘటనపై అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు.

## సమస్యల పరిష్కారానికి 'గుడ్‌మార్నింగ్ మణికొండ'

మణికొండ, మార్చి 15 : మణికొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'గుడ్ మార్నింగ్ మణికొండ' పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం మై హోమ్ అవతార్, హాల్‌మార్క్ విసినియా అపార్టుమెంట్స్ పరిసర ప్రాంతాల్లో నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్‌వాసులు పలు సమ స్యలను నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.

- హెవీ ట్రక్కులు తిరుగుతున్న కారణంగా రహదారి అధ్వాన్నస్థితిలో ఉన్నదని, ఇక్కడ ప్రతి రోజు 30 స్కూల్ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలతో తీవ్ర అంతరాయం కలుగుతుందని వాపోయారు. మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి ఇక్కడ రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు.
- హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కు సంబంధించిన కాండూట్‌పై నుంచి మురుగునీరు ప్రవహిస్తుండడంతో రాబోయే కాలంలో గండిపేట నుంచి వచ్చే మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు.
- ఒకప్పుడు శుద్ధమైన మంచినీరు, చేపల కేంద్రంగా ఉన్న ముష్కిన్ చెరువు ఇప్పుడు కలుషితమై దుర్గంధం వెదజల్లుతూ అన్యాక్రాంతం అవుతున్నదని,



మణికొండ మున్సిపాలిటీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

దీంతో హైడ్రా, మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ వారు చెరువు యొక్క ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లు నిర్ధారించి ఆ ప్రాంతంలో సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, ధనరాజ్, గుట్టమీది నరేందర్, లక్ష్మణ్ రావు, ముత్తంగి లక్ష్మయ్య, ఉపేం దర్‌నాథ్‌రెడ్డి, కిరణ్ యాలాల, సుమనళిని, మహేందర్, బొడ్డు శ్రీధర్, కందాడ ప్రవీణ్‌కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీగా నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సీనియర్ నేత డా.దాసోజు శ్రవణ్ కుమార్‌ను శనివారం జూబ్లీ హిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్‌తోపాటు పలువురు నేతలు కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావేత్త , బహుముఖ ప్రజ్ఞాశాలి డా. దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు. *– బంజారాహిల్స్, మార్చి 15*

## టెక్నాలజీతో మెరుగైన ఫలితాలు




హైదరాబాద్, మార్చి 15: రోజురోజుకు అందుబాటులోకి వస్తున్న అత్యాధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా వైద్య రంగంలో మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ సర్జరీ వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక వైద్య విధానాలు, రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటిగ్రేషన్ వంటి అత్యాధునిక వైద్య విధానాలు, ఆర్థోస్కోపిక్ శస్త్రచికిత్స తదితర అంశాలపై 'హైదరాబాద్ ఆర్థోస్కోపీ కాన్‌కేవ్-2025' పేరిట బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్‌లో ఏర్పాటుచేసిన 2 రోజుల అంతర్జాతీయ సదస్సు, లైవ్ వర్క్ షాప్‌ను గవర్నర్ శనివారం ప్రారంభించారు. గవర్నర్ మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీ వినియోగాన్ని అన్ని రంగాలు అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్, డాక్టర్ పవన్ గోరుకంటి, నియర్ స్పోర్ట్స్ ఆర్థోస్కోపీ సర్జన్, డాక్టర్. ఆర్.ఎ. పూర్ణచంద్ర తేజస్వి పాల్గొన్నారు.

## పురాతన ధర్మాన్ని మర్చిపోవద్దు ..

వ్యవసాయ యూనివర్సిటీ,( హైదరాబాద్ ) మార్చి 15 : దేశంలో యువత పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి పురాతన ధర్మాన్ని మర్చిపోయిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. శనివారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాటు చేసిన దక్షిణ పదాత్రుత ఏజెన్సీ గ్లోరియా ఆఫ్ భారత్ నేషనల్ సెమినార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్ తరాలకు భారతదేశ పురాతన ధర్మాన్ని వివరించాలని సూచించారు.

**IN THE COURT OF THE XIII ADDITIONAL DISTRICT JUDGE, AT VIJAYAWADA.**
**O.S.NO. 39 OF 2024**

**Between:**
Narra Ravi Kiran ...Plaintiff
And
1. Bhogavalli Satyavathi & 2 Others ..Defendants

To
Defendant-3:
Pothina Prasanthi, W/o. Harish Kumar, Hindu, Aged 37 years, Resident of D.No. 8-3-966/16, Flat No. 203, KOR Residency, Road No. 3, Nagarjuna Nagar, Near Heritage Milk Booth, Srinagar Colony, Khairatabad, Hyderabad, Telangana State.

The above said matter has been filed for Specific Performance of the sale Agreement against you and others and is posted to **08-04-2025** for your appearance at 10.30 a.m., before the Hon'ble XIII Additional District Judge Court at Vijayawada., take notice that if you fail to appear accordingly the case will be heard and decide ex-parte.

// By Order of the Court//
Adjournment Dt: 08-04-2025
**Sri U.PRAKASAM, Advocate**
Museum Road, Governorpet, Vijayawada-520 002, **9440323149.**

**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, RANGA REDDY DISTRICT : AT : L.B. NAGAR**
**C.C.No. 505 of 2024**

**Between:**
Tamada Rajesh ...Complainant
**And**
1. M/s. Fortune 99 Homes,
2. Maddirala Rosi Reddy, S/o. Poli Reddy,
3. Kota Vijay Babu, S/o. Alfred, ...Opposite Parties

To
I. M/s. Fortune 99 Homes, having its Registered Office at 101 & 202, beside NTR Trust Lane, HUDA Layout, Cyber Heights, Road No. 2, Banjra Hills-500 034, Rep. by its Managing Partner: Maddirala Rosi Reddy (OP-1).
II. Kota Vijay Babu, S/o. Alfred, Age: 45 Years, Occ: Business, R/o. H.No. 8-2-603/1/19, Flat No. 204, Salient Banjara Apts., Road No. 10, Banjara Hills, Khairtabad, Hyderabad-500 034 (OP-3).

Take notice that my client Tamada Rajesh, S/o. Tamada Venkata Ramana, Aged about 41 years, Occ: Pvt. Employee, Both R/o. Flat No. 502, Rock Gardens, Marva Township-B, Behind Hanuman Temple, Narsing, Ranga Reddy District, Telangana-500 089, filed Consumer Complaint against both of you vide C.C.No. 505 of 2024 before The District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District at L.B. Nagar and you are arrayed as opposite party No. 1 and 3 respectively. Further, the notices sent by the District Commission could not be served upon you in due course, as such the Hon'ble District Commission directed us to take out substitute service through paper publication and the above complaint is coming for your appearance on 07-04-2025.

Therefore, you are hereby called upon to appear in person or through an advocate before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District. L.B.Nagar on **07-04-2025 at 10.30 am.,** in the above matter, otherwise the matter will be decided in accordance with law by setting you ex-parte.

**Sd/- P.LAKSHMAN GOUD, Advocate**
**Ph: 9848844177**
By the orders of the District Consumer Disputes Redressal Commission, R.R. District.

నైపుణ్యానికి స్వాగతం

**కేర్ హాస్పిటల్స్ అధునాతన ఆశా కిరణాలు**

CARE HOSPITALS

కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్‌లో మేము ఎప్పుడూ విశ్వసించేది గొప్పవారి ద్వారానే గొప్ప సంస్థల నిర్మాణం ఉంటుందని, అలాగే ఇప్పుడు మేము మా కుటుంబంలోనికి సగర్వంగా ముగ్గురు విశిష్టమైన స్పెషలిస్టులకు స్వాగతం పలుకుతున్నాము. వీరు ఒక్కొక్కరూ ప్రపంచ శ్రేణి నిపుణులు, పూర్తి అంకిత భావం కలిగిన వారు మరియు రోగి సంరక్షణలో నైపుణ్యమైన దృక్కోణం కలిగినవారు.



**DR. KIRAN LINGUTLA**
MBBS, D Ortho, MRCS (Edinburgh-UK), FRCS Ed (Tr & Ortho), MCh Ortho UK, BOA, Sr. Spine Fellowship UHW, Cardiff, UK
Clinical Director & Sr. Consultant, Orthopaedic Spine Surgeon

స్పైన్ కేర్‌లో శ్రేష్ఠం

FRCS (UK) కార్డిఫ్ స్పైన్ సర్జరీ ఫెలోషిప్‌తో విశ్వజనీన శిక్షణ పొందిన డా. లింగుట్ల 22 సంవత్సరాల అనుభవాన్ని కలిగి యున్నారు మరియు కాంప్లెక్స్ స్పైన్ సర్జరీలు, స్పైనల్ ట్రామా మేనేజ్‌మెంట్ మరియు మినిమల్లీ ఇన్‌వాసివ్ విధానాలలో పేరొందినవారు. వారి నైపుణ్యం కేర్ నైపుణ్య వారసత్వాన్ని పటిష్టం చేస్తుంది.

CARE Hospitals, Banjara Hills & HITECH City



**DR. DEVANAND DEGULMADI**
MBBS, MS (Ortho) Gold medalist, Fellow in Spine (SSHRI), Fellow in Spine (USA, South Korea, Italy)
Sr. Consultant - Orthopaedic Spine Surgeon

విశిష్టమైన స్పైన్ సర్జన్

USA, సౌత్ కొరియా మరియు ఇటలీ నుండి ప్రత్యేకమైన శిక్షణ పొందిన 16 సంవత్సరాలు అనుభవం కలిగిన డా. దేవానంద్ ఆంకో స్పైన్ సర్జరీ, మినిమల్లీ ఇన్‌వేసివ్ & కాంప్లెక్స్ స్పైన్ విధానాలు మరియు స్పైన్ డిఫార్మిటీ కరెక్షన్‌లో నిపుణులు. అతని నాయకత్వంలో స్పైన్ సర్జరీకి నైపుణ్య కేంద్రంగా కేర్ బంజారా హిల్స్ మరియు స్పైన్ హబ్‌లో అగ్రగామిగా కేర్ మలక్‌పేట్ రూపు దిద్దుకుంటాయి.

CARE Hospitals, Banjara Hills & Malakpet



**DR. KIRAN KUMAR VARMA K**
MBBS, MD, MEM, DEM (UK), FICM
Associate Clinical Director HOD & Senior Consultant, Emergency Medicine

అత్యవసర ఔషధాలు అందించుట

ట్రామా కేర్, క్రిటికల్ కేర్ & ర్యాపిడ్ రెస్పాన్స్ మేనేజ్‌మెంట్‌లో 17 సంవత్సరాల అనుభవం కలిగిన డా. వర్మ ప్రతి ప్రాణాపాయ కేసులకు త్వరితగతిన నైపుణ్యం మరియు అంకితభావంతో అందించుటకు హామీనిస్తూ కేర్ బంజారా మరియు మలక్‌పేట్ వద్ద అత్యవసర ఔషధాలు అందించుటలో వినూత్న పద్ధతులకు శ్రీకారం చుడుతున్నారు.

CARE Hospitals, Banjara Hills & Malakpet

మా నూతన స్పెషలిస్టులకు హృదయపూర్వక స్వాగతం - మనం అంతా కలిసి బాగు చేద్దాం, వినూత్నీకరణతో స్ఫూర్తినిద్దాం.

For appointment, call: **040 6810 6529**

carehospitals.com